మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనంకోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
01 ఆదివారం ఫిబ్రవరి 2026 పేజిలు:8

# లఖందిడ్డి గ్రామాన్ని మా గ్రామం కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తా

♦లఖందిడ్డి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ లో మంత్రి అచ్చెన్న





**టెక్కలి జనవరి 31 మనం న్యూస్ :** లఖందిడ్డి గ్రామాన్ని మా సొంత గ్రామం నిమ్మాడ కంటే భిన్నంగా అబివృద్ధి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు .శ్రీకాకుళం జిల్లా , కోటబొమ్మాళి మండలం , లఖందిడ్డి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. లఖందిడ్డి గ్రామం హైస్కూల్ ఎదురుగా మాజీ సర్పంచ్ కర్రి అప్పారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశ వేదికలో మంత్రి మాట్లాడుతూ "ప్రతి నెలా ఒకటో తేదీ పేద ప్రజలకు పండుగలా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెరిగిన పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తూ, ప్రభుత్వం మాట ఇచ్చినట్లుగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు పెరిగిన పెన్షన్లతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తూ రూ.50 వేల కోట్లకు పైగా వ్యయం చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.700 కోట్లతో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టామని, రైతులకు సాగునీరు అందించేందుకు వంశధార రిజర్వాయర్ పనులకు రూ.16.50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని, సూపర్-6 హామీలన్నింటినీ 20 నెలల వ్యవధిలోనే నెరవేర్చామని పేర్కొన్నారు. అర్హులైన వారికి నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారం,

# అధికారం నుండి అధ:పాతాళానికి తొక్కినా వైసీపీకి బుద్ధి రాలేదు : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



- అంబటి వాఖ్యలను ఖండించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.
- వెనక్కి తీసుకోవాలి, భేషరతుగా క్షమాపణ చెప్పాలి.
- అప్పుల ఊబి నుండి అభివృద్ధి వైపు తీసుకెళ్లిన ఘనత

**జనవరి 31 మనం న్యూస్ :** తాడేపల్లి ప్యాలస్ ఆదేశాలను తు చా తప్పకుండా పాటిస్తున్న అంబటి రాంబాబు లాంటి వైసిపి నేతలు.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై చేసిన అభ్యంతకర వ్యాఖ్యలను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ప్రవర్తన కారణంగానే ప్రజల నుండి తిరస్కారాన్ని ఎదుర్కొని పదకొండు సీట్లకు పరిమితమైన వైసీపీ.. ఇంకా అదే పంథాను కొనసాగిస్తుండటం దురదృష్టకరమని అన్నారు. చంద్రబాబు పనితీరును ప్రపంచం మెచ్చుకుంటూ ఉంటే.. ఓర్వలేని వైసీపీ నేతలు.. పాత ధోరణిలోనే మళ్లీ వెళుతుండటం తోక వంకర సిద్ధాంతాన్ని గుర్తు చేస్తోందని అన్నారు. అధికారంలో ఉన్నా.. విపక్షంలో ఉన్నా.. ప్రజలతో ఉండటం అలవాటు చేసుకున్న చంద్రబాబుపై ఆంధ్ర రాష్ట్ర ప్రజల విశ్వసనీయతను ఎవ్వరూ దెబ్బతీయలేరని.. ఆయనపై బురద జల్లాలని తాడేపల్లి ప్యాలస్ ఆదేశాలు అంబటి లాంటివాళ్ళు పాటిస్తే... ఆ బురద వారికే అంటుతుందని ఎద్దేవా చేశారు.




చంద్రబాబును గుండెల్లో పెట్టి పూజించేవాళ్ళు కోట్లాదిమంది ఉన్నారన్న విషయాన్నిఆయనపై అనవసర విమర్శలు చేసే వైసిపి నేతలు గుర్తెరగాలని హెచ్చరించారు. వైసీపీ పాలనలో అట్టడుగున ఉన్న రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి అభివృద్ధి వైపు తీసుకెళ్లిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని స్పష్టం చేశారు.

# చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన టిడిపి



**అమరావతి మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో జనవరి 2026:** తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్య విలువలకు, రాజకీయ సంస్కా రానికి పూర్తిగా విరుద్ధంగా ఉన్న ఈ వ్యాఖ్యలు అత్యంత అభ్యం తరకరమని పార్టీ పేర్కొంది .శనివారం మీడియాతో మాట్లా డిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాల్లో విధానాలు, పాలనపై విమర్శలు సహ జమని, కానీ వ్యక్తిగత దూష ణలకు ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు. "ఈరోజు చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమ ర్శల గడిని దాటి, దశాబ్దాలుగా రాష్ట్ర అభివృద్ధికి అంకితమైన జీవితం గల ఒక దార్శనిక నాయకుడిని అవమానించాలనే ఉద్దేశంతో చేసిన ప్రయత్నంగా కనిపిస్తు న్నాయని ఆయన అన్నారు. అంబటి రాంబాబు ఉపయో గించిన భాష రాజ కీయ బాధ్యతను, ప్రజాస్వామ్య మర్యా దలను పూర్తిగా ఉందని పల్లా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. "ఇలాంటి అసభ్య, నియంత్రణలేని వ్యాఖ్యలు పునరావృతమవుతూ రావడం దురదృష్టకరం. కానీ ఈరోజు చేసిన వ్యాఖ్యలు మరింత తీవ్రమైనవి అవి మొత్తం తెలుగు జాతి ఆత్మ గౌరవాన్నే గాయపరుస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడుని కించ పరచడం ఒక వ్యక్తిపై దాడి మాత్రమే కాదని, రాష్ట్ర అభివృద్ధితో తనను తాను అనుసంధానంగా భావించే కోట్లాది మంది తెలుగు ప్రజల గౌరవాన్ని అవమానిం చడమే నని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు స్పష్టం చేశారు. ఈ వ్యవహా రాన్ని పార్టీ అత్యంత గంబీ,రంగా పరిగణిస్తోందని, మౌన ప్రేక్షకులుగా నిలబడ బోమని ఆయన హెచ్చ రించారు. అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను ఉప సంహ రించుకుని, ఎలాంటి షరతులు లేకుండా బహిరంగ క్షమాపణ చెప్పాలని టిడిపి డిమాండ్ చేసింది. "తాను చేసిన తప్పు తీవ్రతను అంగీకరించి ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్పే వరకు, ఈ అంశాన్ని రాజకీయంగా, ప్రజాస్థాయిలో కొనసాగిస్తాం అని పల్లా శ్రీనివాసరావు స్పష్టంగా ప్రకటించారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన గంటా



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** జీవీఎంసీ 6వ వార్డు పరిధిలోని లక్ష్మీవానిపాలెంలో భీమిలి ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 63లక్షల మందికి ప్రతినెల రూ.2,800 కోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నామని చెప్పారు. కొత్తగా ఈ నెలలో 8 వేల మందికి స్పౌజ్ పెన్షన్లు కింద రూ.3 కోట్లు విడుదల చేశామన్నారు. పెన్షన్ల సహా అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అంద జేస్తున్నామని వెల్లడించారు. జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, దాసరి శ్రీనివాస్, యార్లగడ్డ జీవన్ కుమార్, మన్యాల సోంబాబు, మొల్లి లక్ష్మణరావు, లొడగల జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, మామిడి దుర్గారావు, పోతిన ప్రసాద్, కె.అచ్యుతరావు, సంతోష్ నాయుడు, కృష్ణయ్య, పి.నాగేశ్వరరావు, వరప్రసాద్, అనురాధతదితరులు పాల్గొన్నారు.

# పద్మాపురం గార్డెన్లో ప్రారంభమైన ఐ లవ్ అరకు పుష్ప ప్రదర్శన



**అరకులోయ మనం ప్రతినిధి:** అరకు ఫెస్ట్‌లో భాగంగా మూడవ రోజు పద్మాపురం గార్డెన్‌లో ఐలవ్ అరకు హ్యాష్ ట్యాగ్‌తో ఉన్న పుష్ప ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ పుష్ప ప్రదర్శన మంత్రముగ్ధుల్ని చేస్తుందన్నారు. పూలతో నిర్మించిన వివిధ ఆకృతులు అరకు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ, పాడేరు ఇంచార్జ్ ఆర్డివో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎమ్ వి ఎస్ లోకేశ్వరరావు, పర్యాటక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో బాల్య వివాహ ముక్త భారత్ పై అవగాహన




**చింతపల్లి మనం ప్రతినిధి జనవరి 31 :** అల్లూరి జిల్లా చింతపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య మరియు విద్యాపరమైన అనర్థాలపై బాలికలకు విస్తృత అవగాహన కల్పించారు. అనం తరం "బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్" అనే నినాదంతో పాఠశాల ప్రాంగణం నుంచి ర్యాలీ నిర్వహించి, బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండా లంటూ విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్ పి.రత్నం, పాఠశాల సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు డి.జయ భారతి, జి.సౌజన్యలతో పాటు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బాల్యవివాహాల నిర్మూలనకు సమాజం మొత్తం బాధ్యత తీసుకోవాలని, బాలికల భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వక్తలు తెలిపారు.

# అమ్మా!!.. బాగున్నారా...ఇదిగో మీ పింఛన్

**ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ చేసి అవ్వాతాతల బాగోగులు తెలుసుకున్న జిల్లా కలెక్టర్**

**పింఛనుదారులతో మమేకమై సమస్యలను తెలుసుకున్న కలెక్టర్**



**అరకులోయ మనం ప్రతినిధి:** అమ్మా! బాగున్నారా ఇదిగో మీ పింఛన్! అంటూ ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేసి అవ్వా, తాతల బాగోగులను జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకే ప్రతీనెలా ఇంటింటికీ వెళ్లి పేద ప్రజలకు సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. పేదల సేవలో భాగంగా సామాజిక పింఛన్ల కార్యక్రమం అరకులోయ మండలం మదగడ గ్రామపంచాయతీ, బెంజిపూర్ గ్రామంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అవ్వా, తాతలకు, వితంతువులకు, దివ్యాంగుల ఇంటింటికీ వెళ్లి స్వయంగా పింఛన్లను పంపిణీ చేసి, వారితో మమేకమై బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల పింఛన్ల కింద జిల్లావ్యాప్తంగా 74,295 మందికి రూ.31.38 కోట్ల నగదును పింఛనుదారులకు ప్రతీ నెలా ఒకటవ తేదీన ఠంచనుగా అందజేస్తున్నట్లు చెప్పారు. సాధ్యమైనంత వరకు శత శాతం పింఛన్లు పంపిణీ అయ్యేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఉద్యానశాఖ అధికారి, పంచాయతీ సెక్రెటరీ, ఎఎంసి చైర్మన్ శ్రీమతి లక్ష్మీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన అరకు మారథాన్ చాంపియన్స్

**క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి.**

**అరకు ఫెస్ట్ కు మరింత వన్నె తెచ్చిన అరకు మారథాన్**

**జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**



**అరకులోయ మనం ప్రతినిధి:** క్రీడల్లో రాణించడం వల్ల అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు, ఖ్యాతి లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. అరకు ఫెస్ట్ సందర్భంగా రవ్వలగూడ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుండి అంజోడ, అరుకు పైనరీ వరకు 5 కిలోమీటర్ల మేర నిర్వహించిన అరకు మారథాన్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా, శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు పేరు ప్రఖ్యాతులు కూడా లభిస్తాయి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో క్రీడల పరంగా ప్రతిభకు కొదవలేదని, క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి ప్రపంచంలో మంచి పేరు తెచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉండే వ్యక్తుల శరీర సౌష్టవం, శక్తి భగవంతుడు ఇచ్చిన వరం అని వాటిని క్రీడల్లో ఉపయోగించుకోవాలన్నారు. సంకల్ప బలం ద్వారా ఒలింపిక్స్ లాంటి అంతర్జాతీయ పోటీలలో రాణించే సత్తా ఉన్న క్రీడాకారులు మన ప్రాంతంలో ఉన్నారని, అరకు లాంటి మారథాన్ నులు ఉపయోగించుకొని మరింతగా మెరుగుపడాలన్నారు. ఈరోజు నిర్వహించిన మారథాన్లో 05 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరూ, 500 మంది క్రీడా కారులు పాల్గొని విజయవంతం చేయడం అరకు ఫెస్ట్ కి మరింత ఉత్సాహాన్ని, అందాన్ని తీసుకువచ్చింది అన్నారు. ఒక దేశం ఆర్థికంగా పరిపుష్టంగా లేకపోయిననూ, మిలటరీ పరంగా శక్తిమంతం కాకపోయినాను, క్రీడల ద్వారా మాత్రం ఆ దేశం యొక్క పేరు, గౌరవం, ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతుందని అందుకు ఉదాహరణ జమైకా దేశం అన్నారు. భారతదేశ ప్రపంచ సంపన్న దేశాలలో మొదటి ఐదు స్థానాల్లో ఉందని అది మనకు ఎంతో గర్వకారణమని అన్నారు. భారతదేశం లేకుండా అంతర్జాతీయ వ్యవహారాలు లేవని, ప్రపంచ రాజకీయాలను శాసిస్తుందని, ప్రపంచ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందని, శాంతి స్థాపనకు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అదే విధముగా రాబోయే ఒలింపిక్స్‌లో మనము కూడా కష్టపడి గోల్డ్ మెడల్స్ సాధించి మొదటి మూడు స్థానాల్లో గర్వంగా నిలబడే విధంగా క్రీడాపరంగా మనమందరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంతంలో చురుకుదనం, వేగం, చైతన్యం కలిగిన ఆణిముత్యాలు ఉన్నారని వారిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రతిభ ఉన్న స్థానిక క్రీడాకారులను గుర్తించి పోటీలలో రాణించే విధంగా ప్రోత్స హించాలన్నారు. రాజకీయాల గురించి, చట్టాల గురించి మాట్లాడే దానికంటే క్రీడల గురించి ఎక్కువగా మాట్లాడే రోజులు రావాలన్నారు. స్థానిక కోచ్ సింహాద్రి లాంటి వారు చాలా మంది ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి గ్రామంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు శిక్షణ మెరికల్లా తయారు చేయాలన్నారు. దాని ద్వారా క్రీడలపరంగా అరకు ఖ్యాతి విశ్వవ్యాప్తం అవుతుందన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు యోగాంధ్ర గురించి ఏ వేదిక మీద నైనా, దావోస్ వెళ్లినా మాట్లాడేటప్పుడు అరకు యోగ ప్రస్తావన లేకుండా ఉండదని, అది మన అరకు కు యోగ పరంగా లభించిన గుర్తింపు అన్నారు. నిర్విరామంగా విద్యార్థులచే 108 సూర్య నమస్కారాలు చేయించడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం జరిగిందని, ఈ సందర్భంగా యోగాంధ్రలో అరుకు పేరు మార్మో గిందన్నారు. జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ యువత క్రీడల వైపు ఆసక్తి కనబరచడం వల్ల దురాలవాట్లకు దూరంగా ఉండవచ్చునని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండి వారు ఎంచుకున్న ఏ రంగంలోనైనా మెరుగ్గా రాణించగలుగుతారన్నారు. శక్తివంతమైన శరీర నిర్మాణం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అరకు మారథాన్ ఛాంపియన్స్ ను ప్రథమ బహుమతి వి రమేష్ గన్నెల గ్రామం 15,000/-, రెండవ బహుమతి విశాల్ అభిషేక్ 10,000/-, మూడవ బహుమతి వి.అప్పలస్వామి 5,000/-, నాలుగవ స్థానములో నిలిచిన జి అడ్డ, వి మోహన్ రావు గన్నెల గ్రామం సంయుక్తముగా , ఐదవ బహుమతి వి శ్యామ్యూల్ మజ్జివలస గ్రామంకి అవార్డులు, జ్ఞాపికలు అందజేశారు. మారథాన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొర, స్థానిక గ్రామ సర్పంచ్ దాసు బాబు, డి.ఎస్.పి అభిషేక్, ఇన్చార్జ్ ఆర్డిఓ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి, డి ఎస్ టి ఓ, ఫారెస్ట్ రేంజ్ అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీడి రైతులకు మద్దతు ధర కల్పించాలని సీపీఎం



**గొలుగొండ జనవరి 31 మనం న్యూస్:** గొలుగొండ మండంలో జీడి రైతులకు మద్దతు ధర కల్పించాలని సీపీఎం బృందం డిమాండ్చేశారు. చీగదబపాలెం గ్రామంలో సీపీఎం పార్టీ బృందం శనివారం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామంలోని జీడి తోటలను సందర్శించి, సాగు చేస్తున్న రైతుల కష్టాలను, ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఏడాది పొడవునా చెమటోడ్చి సాగు చేస్తున్న జీడి రైతులకు ప్రస్తుతం మార్కెట్‌లో సరైన ధర లభించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల వ్యవస్థ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు విమర్శించారు. నాణ్యమైన జీడిపిక్కలకు కిలోకు 200 రూపాయల గిట్టుబాటు ధర చెల్లించాలని దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా, ప్రభుత్వమే నేరుగా జీడిపిక్కలను కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని అకాల వర్షాలు, చీడపీడల వల్ల నష్టపోయిన జీడి రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. తమ కష్టార్జితాన్ని దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితిలో రైతులు ఉన్నారని, ప్రభుత్వం స్పందించి తక్షణమే జోక్యం చేసుకోకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని సీపీఎం బృందం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అడిగర్ల రాజు, జి రాము, జి శివ, లక్ష్మణరావు స్థానిక రైతులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ‘మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్’ ఒక సందేశాత్మక చిత్రం

### -దర్శకులు మధు దీప్



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** భీమిలి తిమ్మాపురంలోని విశాఖ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌లో శనివారం ‘మిస్టర్ వర్క్ ఫ్రొమ్ హోమ్’ సినిమా బృందం ప్రీరిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకులు మధు దీప్ మాట్లాడుతూ ఈ సినిమా వ్యవసాయంలో నూతన యంత్ర పరికరాలు వినియోగ ఆధారిత నేపథ్యంలో కథ నడుస్తుందని, దానితో పాటు ప్రస్తుత సమాజం లో మానవ సంబంధాలు తెలియచేసే ప్రేమ కథాంశం మిలితం చేసి రెండింటిని కలిపి చివరికి అద్భుతమైన సందేశం ఇచ్చే చిత్రాన్ని నిర్మించడం జరిగిందని అన్నారు. గ్రామీణ వ్యవసాయ కుటుంబం లో జన్మించిన ఒక యువకుడు, యువతిల మధ్య ప్రేమ, పెళ్లి వ్యవహారం, వినోదం కుటుంబ నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది అని అన్నారు. హీరో త్రిగున్ మాట్లాడుతూ ఈ సినిమా నేటి తరానికి చాలా అవసరం అని భావితరాలకు ఈ సినిమా ఒక మెస్సేజ్ అందించే లా ఉంటుంది అని అన్నారు. సినిమా నిర్మాత అరవింద్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రజలు ప్రశంసలు అందుకునేలా ఉంటుంది అని దర్శకుడు మధు ఈ సినిమా బాగా వచ్చే లా సినిమా తీశారు అని, అందరూ ఆదరించాలని చెప్పారు. ఈ సినిమా ఫిబ్రవరి 13న రిలీజ్ అవుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ పాయల్ రాధా కృష్ణ, చిత్ర బృందం పాల్గొన్నారు.

## పేదల ఆర్థిక భరోసాకు ఎన్టీఆర్ భరోసా
## లబ్ధిదారులు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన
## -ఎమ్మెల్యే కూన రవికుమార్



**మనం న్యూస్ ఆముదలవలస :** ఆముదాలవలస నియోజకవర్గం, పొందూరు మండలం తోలాపి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆముదాలవలస శాసన సభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులకు పెన్షన్‌ను స్వయంగా వారి ఇంటి వద్దకే వెళ్ళి పంపిణీ చేశారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులను శాసనసభ్యులు ఆప్యాయంగా పలకరించి వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేదల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పించే కీలక పథకం అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కా రానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు, అధికారులు పాల్గొన్నారు. తొలాపి గ్రామంలో ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధిని ప్రసాదించండి ....

## వెంకటేశ్వర స్వామిని వేడుకున్న మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ..చేసిన ఖర్మ దేన్ని విడిచిపెట్టదు కలియుగ దైవాన్ని రాజకీయాల్లోకి లాగొద్దు.



చోడవరం మనం ప్రతినిధి జనవరి 31: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తదితర పెద్దలందరకు మంచి బుద్దిని ప్రసాదించమని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ శనివారం చోడవరంలో శ్రీ వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ మేరకు చోడవరం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సుమారు 40 ఏళ్లకు పైగా రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని రాజకీయాల్లోకి లాగడం తగదని, చేసిన ఖర్మ ఫలితం దేన్నీ విడిచిపెట్టి పోదని తెలియజేశారు. తిరుమల శ్రీవారి ప్రసాదంలో ఎటువంటి జంతు కొవ్వు కలవలేదంటూ సర్వోన్నత న్యాయస్థానం ఏర్పాటుచేసిన సిట్ కమిటీ నివేదిక అందజేసినను కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి తిరుమల దేవస్థానం శ్రీవారి లడ్డులో జంతువు పదార్థాలు ఉన్నాయని అసత్య ప్రచారాన్ని నిల దీశారు. న్యాయస్థానాలు శ్రీవారి లడ్డులో ఎటువంటి జంతువు పదార్థాలు లేవని ధృవీకరించడంతో అసత్య ప్రచారాన్ని మానమని సన్మార్గంలో ఉండాలని, కలియుగ తిరుమల దేవదేవునితో ఆటలాడితే, ఖర్మ దేన్ని విడిచి పెట్టదని, దేవ దేవుడు, కోట్లాదిమంది భక్తులు, ప్రజలు తప్పక కూటమి ప్రభుత్వం నాయకులకు తగిన గుణపాఠం చెబుతారని, శ్రీ వెంకటాద్రినాథుడు తగినరీతిలో శిక్షిస్తాడని తెలియజేశారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం గురించి మాట్లాడటం కాదు, సన్మార్గంలో ఉండాలని, సద్భావనతో పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎంపీపీ గాడి కాసమ్మ, సి.డి.సి. మాజీ చైర్మన్ దొండా రాంబాబు, దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ (సత్య), పుల్లేటి వెంకటేష్, కందర్ప గౌరీ శంకర్, పందిరి శ్రీను, బగ్గు శ్యామల, వైఎస్ఆర్సిపి మండల, చోడవరం పట్టణ నాయ కులు ముఖ్య కార్యకర్తలు, భక్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎకనామిక్ విజన్ ప్లాన్ 2047 అమలుపై పాతపట్నం
## నియోజకవర్గ స్థాయి సమీక్ష అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### సమీక్ష సమావేశంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండ్కర్ లిఉద్దానం ఫేజ్-2 జేజేఎం, వంశధార ప్రాజెక్టులపై ప్రత్యేక చర్చ పాతపట్నం సమీక్ష సమావేశం
### పాతపట్నం అభివృద్ధే లక్ష్యం నియోజకవర్గ స్థాయి రివ్యూలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు




పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో గల కె.ఎస్.ఎం ప్లాజాలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి శాఖల వారీ సమీక్ష సమావేశం నిర్వహిం చబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గౌరవ స్వప్నికల్ దినకర్ పుండ్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న మరియు ప్రతిపాదిత వివిధ అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం అంశాలపై శాఖల వారీగా విస్తృతంగా చర్చించారు. అలాగే ఎకనామిక్ విజన్ ప్లాన్ 2047 పాతపట్నం ఆంధ్రప్రదేశ్ కాన్స్టిట్యూయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నియోజక ˇవర్గంలోని ఐదు మండలాల్లో ప్రస్తుతం పూర్తయిన, జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షుణ్ణంగా సమీక్షించారు. అన్ని పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఈ సమావేశంలో ఉద్దానం ఫేజ్-2 జేజేఎం జల్ జీవన్ మిషన్ పనులపై శాసన సభ్యులు జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేకంగా చర్చించారు. అలాగే వంశధార రిజర్వాయర్ ఆయాకట్టులు, బి ఆర్ ఆర్ బ్యారేజ్ బ్రిడ్జ్ అభివృద్ధి పనులు, ఎత్తిపోతల పథకాలు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. ఈ సమీక్షలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, రోడ్లు ౖ భవనాలు, విద్యాశాఖ, విద్యుత్ శాఖతో పాటు పలు శాఖల పనుల పురోగతిపై ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యలపై ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ డి.సత్యనారాయణ ,రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.కృష్ణమూర్తి , జిల్లా అధికారులతో పాటు ఐదు మండలాలకు చెందిన వివిధ శాఖల అధికారులు, ఐదు మండలాల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**టెక్కలి జనవరి 31 మనం న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా , కోటబొమ్మాళిలో అన్నా క్యాంటీన్‌ను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందుతున్న భోజన నాణ్యత, నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. అక్కడ భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. నిరుపేదలకు అన్నా క్యాంటీన్ ఎంతో ఉపయోగకరమని మంత్రి పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**ఆనందపురం. మనం న్యూస్ (జనవరి 31) :** మండలంలోని వేములవలస పంచాయతీలో స్థానిక పంచాయతీ ఉపసర్పంచ్, టిడిపి యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల సకాలంలో పింఛన్లు అందించే ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం చేస్తూ పారదర్శక పాలన అందిస్తుందని అభిప్రాయ పడ్డారు. పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.

## వెయ్యి మంది సువాసనీలచే సామూహిక కుంకుమ పూజలు



**చోడవరం మనం ప్రతినిధి జనవరి 31:** చోడవరం పట్టణంలోని పురాణ, చరిత్ర ప్రసిద్ధి చెందిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవ స్వామి వారి 753వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవముల్లో భాగంగా శనివారం వెయ్యి మంది సువాసినీలచే సామూహిక కుంకుమ పూజలు జరిపినట్లు ఈ.వో ఎస్.వి.వి సత్యనారాయణ మూర్తి తెలియజేశారు. ఈ నెల 28 నుండి స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు, భక్తులు, దాతలు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత 753వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం శ్రీనివాస శరణాగతి మహా మండలి వారిచే స్వామివారికి సుప్రభాతం,విశేష హోమములు, విఖానస ప్రచార వాణి ౖ శ్రీ వేద నారాయణ ఆశ్రమం వారిచే కేశవ స్వామి వారి సంకీర్తనాలాపన, భక్త బృందంచే విష్ణు సహస్రనామం, భగవద్గీత పారా యణములు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామ సీతారామచార్యులు, అర్చక బృందం తెలియజేశారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం యజుర్వేద పారాయణం, సదస్యం, పండిత గోష్టి, సత్కారం తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు, పురప్రజలు స్వామివారి కళ్యాణ మహోత్సవములు, కైంకర్యములలో పాల్గొని, దేవదేవుని మహా ఆశీర్వచనములతో తరించవలసిందిగా ఆలయ కమిటీ విజ్ఞప్తి చేశారు.

# జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకట అప్పారావు



**ఆనందపురం. మనం న్యూస్ ( జనవరి 31):** ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన విశాఖ జిల్లా విఆర్‌వోల సంఘం అధ్యక్షుడు పోతిన వెంకట అప్పారావును ఆంధ్ర ప్రదేశ్ జేఏసీ విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. జిల్లాలో విఆర్‌వోల హక్కులు, సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ సహచరుల విశ్వాసాన్ని సంపాదించినందుకు ఈ బాధ్య తలను అప్పగించినట్లు సంఘ నాయకులు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ముందుండి పని చేసి, గ్రామస్థాయిలో ప్రజలకు సేవలందిస్తూ మంచి పేరు తెచ్చుకున్న అప్పారావు నియామకంపై పెద్దిపాలెం గ్రామస్థులు, విఆర్‌వోలు, జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహించి జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని అప్పారావు తెలిపారు.

# కొవ్వూరు గ్రామంలో ఘనంగా ముగిసిన గౌరీ పరమేశ్వర తీర్థ మహోత్సవం



**రోలుగుంట మనం న్యూస్ జనవరి 31:** రోలుగుంట మండలంలో కొవ్వూరు గ్రామంలో గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఆధునిక ఆకర్షణలతో అద్భుతంగా సాగింది అని గ్రామం మాజీ సర్పంచ్ కొలిపిలి ఈశ్వరరావు తెలిపారు ఆయన మాట్లాడుతూ గ్రామం అంతా విద్యుత్ దీపాలతో అలంకరించి ఉత్సాహాలు ఘనంగా నిర్వహించ బడ్డాయని ఆలయంలో గౌరీ పరమేశ్వరుల స్వామివారుకి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు చుట్టు పక్కల గ్రామంలో ఉన్న భక్తులు దేవతగా పూజించే గౌరీ పరమేశ్వరుల దర్శనం కుటుంబ సమేతంగా భక్తులు వచ్చారు శుక్రవారం రాత్రి భారీ మందు గూడు సామాగ్రి ఆకాశాన్ని రంగులు వెలుగులతో నింపి అద్భుత లైటింగ్ సౌండ్ సిస్టంతో హిందూ సంస్కృతి ధర్మ విలు వలను తరతరాలుగా అందించే వేదికగా నిలిచింది అన్నదాన కార్యక్రమం నూతన ధర్మాన్ని కాపాడాలని సందేశం ఇచ్చారు గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులతో గ్రామంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో అందరూ బాగుండాలి అన్నారు.

# ఆదరించిన పార్టీపై అనుచిత వ్యాఖ్యలు తగవు

### -జనసేన నేత వీర వెంకట్



**చింతపల్లి మనం ప్రతినిది జనవరి 31 :** ఆదరించి అవకాశాలు కల్పించిన పార్టీపై, అదే పార్టీలో పదవులు అనుభవిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. పార్టీకి నష్టం కలిగించే వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు సుర్ల వీరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇతరుల మాటలకు ప్రభావితమై అవగాహన లేకుండా పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. పార్టీని, నాయకులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం రాజకీయ ఎదుగుదలకు ఉపయోగపడదని హితవు పలికారు. పార్టీ అనేది ఒక వ్యవస్థ అని, ఆ వ్యవస్థకు నష్టం కలిగేలా ఎవ్వరూ వ్యవహరించరాదన్నారు. పార్టీపై, నాయకులపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని, లేని పక్షంలో కార్యకర్తల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక పింఛన్ల పంపిణీతో ఆర్థిక భరోసా

### -బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు వై ఎస్ బోస్



**డుంబ్రిగుడ, జనవరి 31, మనం న్యూస్:** సామాజిక పెన్షన్ల పంపిణీతో పేదలకు ఆర్థిక భరోసా చేకూరుతుందని బిజెపి యువ మోర్చా అధ్యక్షులు వై ఎస్ బోస్ అన్నారు. డుంబ్రిగుడ మండలం తూటంగి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులతో వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షన్ దారులను ఆదుకోవాలని ఉద్దేశంతో అత్యధికంగా పెన్షన్ సొమ్మును ఇస్తుందన్నారు. ఒకేసారి రూ.1000 రూపాయలు పెంచి రూ.4000 అందిస్తుందన్నారు. వివిధ వ్యాధులతో బాధపడే వారికి రూ.10000 రూ.15000 ఇస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో మాత్రమే అత్యధికంగా పెన్షన్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. చాలామందికి సామాజిక పెన్షన్లు ఆసరాగా నిలుస్తున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సర్వేయర్ చంటి, డిజిటల్ అసిస్టెంట్ సూరిబాబు, కూటమి నాయకులు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రోలుగుంటలో పశు బీమా పథకం రిజిస్ట్రేషన్



**రోలుగుంట మనం న్యూస్ జనవరి 31 :** రోలుగుంట రుత్తల వారి పశు శాలల వద్ద పశు భీమా నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు పశు వైద్యాధికారి డాక్టర్ నూకేశ్వరరావు,పశుగణ సహాయకులు రాజేశ్వరి, గోపాల్ మిత్ర రాజు, సిబ్బంది కృష్ణ మూర్తి మరియు రైతులు సత్తిబాబు,చిన్నయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ పథకం అమలులో మార్పుల అనంతరం ప్రీమియం లో 85 శాతం రాయితీతో పాడి పశువులు, దుక్కిటెద్దు, గొర్రెలు,మేకలు కు మూడు సంవత్సరాల పాటు భీమా కల్పిస్తారు. ఈ పథకం ద్వారా కేవలం 300 రూపాయలతో రైతులు తమ పశువుల కు 30,000 రూపాయలు వరకు మూడు సంవత్సరాల పాటు ఇన్సూరెన్స్ చేయించుకోవచ్చని తెలిపారు. తద్వారా అనుకోని ప్రమాదాలు, ఆకస్మిక వ్యాధులు మరియు అననుకూల వాతావరణ పరిస్థితులు నుండి తమ పాడి సంపదకు రక్షణ కల్పించుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన మొదలు అయింది అని ఏప్రిల్ నుండి పూర్తి స్థాయిలో అమలు చేస్తారని, అవసరమైన రైతులు సచివాలయ పశు వైద్య సహాయకులు వద్ద తమ ఆసక్తి తెలియచేసి పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా పశువైద్యాధికారి కోరుతున్నారు.

# తక్షణ మరమ్మత్తు..లేదంటే తరలింపు

### లక్ష్మీవానిపాలెం స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన గంటా



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** జీవీఎంసీ 6వ వార్డు లక్ష్మీవానిపాలెం స్కూల్ భవనం మరమ్మతులను యుద్ధప్రాతిపదికన మొదలు పెట్టాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శనివారం 6 వ వార్డు పర్యటనలో భాగంగా స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. భవనం పెచ్చులూడి పోతున్నందున విద్యార్థుల భద్రత పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మరమ్మతులతో సమస్య పరిష్కారం కాని పక్షంలో స్కూల్‌ను వేరే సురక్షిత భవనానికి తరలించాలని సూచించారు. ప్రహరీ గోడ కూడా పడిపోయే పరిస్థితిలో ఉన్నందున ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్కూల్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. సౌకర్యాలగురించి, విద్యాబోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

**పార్కు నిర్వహణ భేష్ ...** పీఎం పాలెం ఆఖరి బస్టాప్ హెచ్.బి.కాలనీ సమీపంలోని యోగా థీమ్ పార్కును నిర్వహిస్తున్న అసోసియేషన్ ను గంటా అభినందించారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసుకోవడం సహా పార్కుకు వచ్చే వారు కూర్చోవడానికి వెసులుబాటు కల్పిస్తున్నామని, ఫంక్షన్ల కోసం పార్కు ప్రదేశాన్ని అద్దెకు ఇస్తున్నామని నిర్వాహకులు వివరించారు. పార్కును చక్కగా అభివృద్ధి చేస్తున్న అసోసియేషన్ ను ఆదర్శంగా తీసుకుని.. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఆయా కాలనీ అసోసియేషన్లు పార్కులను దత్తత తీసుకోవాలని సూచించారు. కాలనీ వాసులు రూ.5 లక్షలు ఖర్చు చేసి పార్కులో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలియజేయగా.. ఇకమీదట పార్కులో కావాల్సిన పనులు జీవీఎంసీ చేపడుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పీఎం పాలెంలో జీవీఎంసీ ఓపెన్ స్పేస్ స్థలాన్ని సందర్శించి.. ఆ ఖాళీ స్థలంలో తక్షణమే పార్కు, వాకింగ్ ట్రాక్ వంటి వసతులను ఏర్పాటు చేయాలన్నారు.

**రోడ్డు మీద డెబ్రీస్ ఇంకా ఎంతకాలం ఉంచుతారు?**

పీఎం పాలెం మెయిన్ రోడ్డు వెంబడి డ్రైనేజీ పక్కనే కుప్పలుగా వేసిన డెబ్రీస్ ను తక్షణమే తొలగించాలని గంటా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ప్రధాన కాల్వల పైన వేసిన ప్రైవేట్ పలకలను పగలగొట్టడం వల్ల పోగైన డెబ్రీస్ కారణంగా ట్రాఫిక్ కు కూడా ఇబ్బంది కలుగుతోంది. సంక్రాంతి ముందు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో డెబ్రీస్ ఇప్పటికీ ఎందుకు క్లియర్ చేయలేదని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడిని, ఏసీపీ శాస్త్రిని ప్రశ్నించారు. ఇంకా ఎంతకాలం ఉంచుతారని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, యార్లగడ్డ జీవన్ కుమార్, గరే గుర్నాథ్, మాన్యాల సోంబాబు, మొల్లి లక్ష్మణరావు, దాసరి శ్రీనివాస్, లొడగల జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, కృష్ణయ్య, సంతోష్ నాయుడు, గొల్లంగి ఆనంద్ బాబు, మామిడి దుర్గారావు, అచ్యుతరావు, నాగోతి సూర్య ప్రకాష్, పి. నాగేశ్వరరావు, వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు నైతిక విలువలు అవసరం




**ఆనందపురం. మనం న్యూస్ ( జనవరి 31):** జర్నలిజలో నైతిక విలువలు ఎంతో అవసరమని ఆనందపురం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు డబ్బీరు విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఆర్ఎంపీల సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గానికి సత్కారం ఏర్పాటు చేశారు. ఈ సభలో విజయ్ కుమార్ మాటాడుతూ కులమతాలు, రాగద్వేషాలు, బంధుత్వాలకు అతీతంగా జర్నలిజం చేయాలన్నారు. సమాజానికి ఉపయోగపడే వార్తలను అన్వేషించాలన్నారు. సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా వార్తల సేకరణలో ముందుండాలన్నారు. సమాజంలో గల వ్యక్తుల నుండి ఎదుర్కొంటున్న సవాళ్లకు ధీటుగా బదులు ఇవ్వాలన్నారు. మన ప్రాంతంలో 30 ఏళ్లకు పైబడి జర్నలిజంలో పాతుకుపోయి అపార అనుభవం ఉన్న సీనియర్ల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ రంగంలోకి అడుగుపెట్టిన జూనియర్లు కాస్త అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఆర్ఎంపీల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి మాట్లాడుతూ వైద్య పత్రిక రంగాలు పరస్పర సహకారంతో ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన కార్యవర్గానికి సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు దొంతల చినశ్రీను, రౌతు నాగరాజు, రెడ్డిలక్ష్మణ, ఎరుకొండ అప్పల రాజు, శివ దళాయి, ఉప్పాడ నవీన్ లతోపాటు ఆర్ఎంపీ సంఘం నుండి కోన ప్రకాష్, సుధాకర్ రెడ్డి, కనకారావు, రఘు, నాగేశ్వరరావు, వినోద్ కుమార్, లోగిస గణేష్, వాసు, పద్మ, సరస్వతి, కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**రోలుగుంట మనం న్యూస్ జనవరి 31 :** రోలుగుంట మండలంలో కొవ్వూరు పంచాయతీలో ఐ టీడీపీ మండల ప్రెసిడెంట్ బంటు రాజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ప్రతి నెల సకాలంలో పెన్షన్లు అందించే ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు మండలంలో 24 పంచాయతీల్లో 16 గ్రామా సచివాలయాల్లో పరిధిలో 8,844 మంది లబ్ధిదారులకు 3,73 కోట్ల నిధులు పెన్షన్ పంపిణీ చేసినట్లు అన్నివర్గాల వారికి సమానంగా న్యాయం చేస్తూ పారదర్శక పాలన అందిస్తుందని అలాగే పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించే దశగా ప్రభుత్వం సమాన న్యాయం చేస్తూ పారదర్శక పాలన అందిస్తుందని అలాగే ఇచ్చిన మాట తప్పకుండా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలి పారు. అలాగే మండలంలో 90 శాతం వివిధ గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేశామన్నారు.

# నేడే అభయాంజనేయ స్వామి తీర్ధ మహోత్సవం



**అనకాపల్లి /చీడికాడ మనం బ్యూరో :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలో వెలసి ఉన్న అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం ప్రతి ఏడాది మాదిరిగా ఫిబ్రవరి 1న నిర్వహిస్తున్నారు. ఈ తీర్థం సందర్భంగా వేకువ నుండి పూజలు ప్రారంభం అవ్వడమే కాకుండా ఆరోజు రాత్రి పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# అవ్వ తాతల ఆనందమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## టిడిపి అధ్యక్షురాలు సన్యాసమ్మ సంధ్య



**ముంచంగిపుట్టు మనం ప్రతినిధి :** అవ్వ తాతల ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముంచంగి పుట్టు మండల టిడిపి అధ్యక్షు రాలు కిలో సన్యాసమ్మ అన్నారు .ముంచంగిపుట్టు మండలం కించయిపుట్టు పంచాయతీ, కించయిపుట్టు ముంచంగిపుట్టు మండల కేంద్రంలో,పార్టీ నాయ కులతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామజిక పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తెగుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారక రామారావు ప్రారంభించిన సంక్షేమ బాటను నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర వంతంగా కొనసాగిస్తున్నారని, అవ్వ తాతలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఫిబ్రవరి నెలలో ఇచ్చే పెన్షన్ ఆదివారం సెలవు రోజు కావడంతో జనవరి నెలలోనే ముందుగా అందిస్తు న్నామని. వృద్ధులకు, వితంతు వులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు, , చికిల్ సెల్ అనీమియా బాధితులకు, పెరా లసిస్ వంటి బాధితులకు, కఠిన వ్యాది గ్రస్తులకు పెన్షన్లు అంది స్తున్నామని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో మళ్ళీ సంక్షే మం, అభివృద్ధితో ముందుకు పోతుందని, భవిష్య త్తులో ప్రతి ఒక్క కుటుంబానికి పెన్షన్ అందించడమే ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు.ఈ కార్య క్రమం లోమా జీ అరకు పార్ల మెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం పి ఏ సి ఎస్ డైరెక్ట్ రోబ్బ గణపతి సినియర్ నాయకుడు లిమిక్య సిద్దేశ్వర రావు సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్ యువ నాయకుడు పద్మనాభం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో మట్టి నమూనా సేకరించాలి

## వ్యవసాయ అధికారిని ఎల్ వై కాంతమ్మ



**దేవరాపల్లి మనం ప్రతినిధి:** క్షేత్రస్థాయిలో మట్టి నమూనాను సేకరించాలని మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలియజేశారు శనివారం మండలంలో గల చేనుల పొలెంలో మట్టి నమూనాను ఏ విధంగా సేకరించాలని అంశంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా కాంతమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ పార్మింగ్ పథకం ప్రకారం 12 గ్రామాల్లో 12 06 మట్టి నమూనాలను సేకరించాలని తెలియజేశారు మట్టి నమూనాను సేకరించే విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అలసత్వం వహించకూడదన్నారు సిబ్బంది ఆయా గ్రామాల్లోకి వెళ్లే ముందు రైతులకు ముందస్తు సమాచారం తెలియజేయలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిధుల నుంచి తాగు నీటి బోరుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ పెంటమ్మ



**దేవరపల్లి మనం ప్రతినిధి:** మండల కేంద్రం చొక్కాకుల కల్లాలు వద్ద తాగునీటి బోరు ఏర్పాటుకు సర్పంచ్ సబ్బువరపు పెంటమ్మ మాలి బాబు శనివారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ నుంచి లక్ష రూపాయలు నిధులతో రైతులకు తాగునీటి కోసం బోర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అన్ని విధాల అభివృద్ధికి పెద్దపేట వేసిందన్నారు తాగునీటి బోరును ఏర్పాటు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాడుగుల మార్కెట్ కమిటీ బోర్డ్ డైరెక్టర్ బంధం అప్పలరాజు పంచాయతీ పాలకవర్గ సభ్యుడు కొల్లి ఈశ్వరరావు టిడిపి సీనియర్ నాయకులు అల్లు అబద్ధం బండారు అప్పలనాయుడు కొల్లి శ్రీను (వజ్రం) అనిమిరెడ్డి పోతురాజు తోట ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ఒక రోజు ముందే పింఛన్లు పంపిణీ ఎంపిడివో సీతామహాలక్ష్మీ



**చింతపల్లి, మనం ప్రతినిధి జనవరి 31 :** మండలంలోని చింత పల్లి పంచాయతీ కందులగాది గ్రామంలో శనివారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపిడివో సీతామహాలక్ష్మీ పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, లబ్ధిదారులకు ప్రతీ నెల 1వ తేదీన పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని , అయితే ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధి, ఆరోగ్య అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పండగ వాతావరణంలా కార్యక్రమం జరిగింది. మండల కేంద్రంలో సర్పంచ్ సబ్బువరపు పెంటమ్మ మాలి బాబు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు పెన్షన్ లబ్ధిదారులకు శనివారం అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కిలపర్తి మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగా పెన్షన్లను అందజేస్తామన్నారు కూటమి ప్రభుత్వం అభివృద్ధితోపాటు సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు గత ఏ ప్రభుత్వం ఇటువంటి సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు ఇవ్వలేదన్నారు భవిష్యత్తులో ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిపాలన అధికారి ఉమాదేవి పాలకవర్గ సభ్యులు కొల్లి ఈశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షుడు గుల్లిపల్లి అర్జున అల్లు అబద్ధం బండారు అప్పలనాయుడు సబ్బవరపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జన్మన్ ఇల్లు బిల్లు చెల్లించాలి

**ముంచంగి పుట్టు మనం ప్రతినిధి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని, పీఎం జన్ మన్ ఇల్లు బిల్లులు చెల్లించాలని ఫిబ్రవరి 5న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని, సిపిఎం పిలుపు ఇచ్చింది. శనివారం సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎంఎం శ్రీను అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వి.బి.జి.రామ్.జి పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ,ఆదివాసీ ప్రాంతాల్లో ఉన్న కోట్లాది మంది పేద ప్రజలకు దూరం చేయుటకు ప్రయత్నం చేస్తుందని,అందులో భాగంగానే కేంద్రం 90,రాష్ట్రం 10 శాతం చొప్పున నిధులు కేటాయించేది,కొత్త స్కీమ్ ప్రకారం కేంద్ర 60,రాష్ట్రం 40 శాతం పెంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం మీద సుమారు ఐదు వేల కోట్లు రూపాయలు ఆర్థిక భారం పడుతుంది,దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేతులు ఎత్తేసే అవకాశం ఉందని తెలిపారు,అలాగే పీఎం జన్ మన్ ఇల్లులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు వెంటనే విడుదల చేయాలని,బకాయి బిల్లులు చెల్లించాలని ఫిబ్రవరి 5న జరిగే మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమంలో

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పండగ వాతావరణంలా కార్యక్రమం జరిగింది మండల కేంద్రంలో సర్పంచ్ సబ్బువరపు పెంటమ్మ మాలి బాబు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు పెన్షన్ లబ్ధిదారులకు శనివారం అందజేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కిలపర్తి మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగా పెన్షన్లను అందజేస్తామన్నారు కూటమి ప్రభుత్వం అభివృద్ధితోపాటు సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు గత ఏ ప్రభుత్వం ఇటువంటి సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు ఇవ్వలేదన్నారు భవిష్యత్తులో ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ పరిపాలన అధికారి ఉమాదేవి పాలకవర్గ సభ్యులు కొల్లి ఈశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షుడు గుల్లిపల్లి అర్జున అల్లు అబద్ధం బండారు అప్పలనాయుడు సబ్బవరపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వీసమామిడిలో పింఛన్లు పంపిణీలో యువ నేత కోడా వెంకట సురేష్ కుమార్



**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతినిధి జనవరి 31:** ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణిలో భాగంగా శనివారశీ వంతడపల్లి పంచాయతీ వీసమామిడిలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పింఛను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పించన్లు పంపిణీ చేశామన్నారు.ఒకటవ తారీఖు ఆదివారం కావడంతో శనివారమే పింఛను పంపిణీ కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్లు తామర మూర్తిబాబు, కొంతెలి వెంకట ప్రసాద్, గ్రామకమిటి కార్యదర్శి మూడవ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మడవ సన్యాసిరావు,పంచాయతీ సెక్రటరీ బోధ నారయనమ్మ, నూకరాజు, జోగులు, రత్నాలమ్మ, పొట్టన్న తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పై అంబటి అనుచిత వ్యాఖ్యలు హేయం



**శ్రీకాకుళం మనం న్యూస్ ( జనవరి 31) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే కూన రవికుమార్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో అంబటి రాంబాబు తీరుపై ఘాటు విమర్శలు గుప్పించారు. రాజకీయాల్లో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమని కూన రవికుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, అంబటి చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచమైనవని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో నోరు పారేసుకున్న కారణంగానే ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని, ఘోర పరాజయం ఎదురైనా అంబటి రాంబాబుకు సిగ్గు రావడం లేదని మండిపడ్డారు. వైసీపీ మళ్లీ బూతుల సంస్కృతిని రాజకీయాల్లోకి తెస్తూ రాష్ట్ర రాజకీయాలను కలుషితం చేస్తోందని ఆరోపించారు. గొడవలు, హత్యలకు ప్రయత్నించే ధోరణిని ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు.అంబటి రాం బాబు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అంబటిని రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు. తన నోరును అదుపులో పెట్టుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని స్పష్టం చేశారు.

# పీఎం జన్మన్ ఇల్ల బిల్లు చెల్లించాలి



ముంచంగి పుట్టు మనం ప్రతినిధి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని, పీఎం జన్ మన్ ఇల్లు బిల్లులు చెల్లించాలని ఫిబ్రవరి 5న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని, సిపిఎం పిలుపు ఇచ్చింది. శనివారం సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎంఎం శ్రీను అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వి.బి.జి.రామ్.జి పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ,ఆదివాసీ ప్రాంతాల్లో ఉన్న కోట్లాది మంది పేద ప్రజలకు దూరం చేయుటకు ప్రయత్నం చేస్తుందని,అందులో భాగంగానే కేంద్రం 90,రాష్ట్రం 10 శాతం చొప్పున నిధులు కేటాయించేది,కొత్త స్కీమ్ ప్రకారం కేంద్ర 60,రాష్ట్రం 40 శాతం పెంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం మీద సుమారు ఐదు వేల కోట్లు రూపాయలు ఆర్థిక భారం పడుతుంది,దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేతులు ఎత్తేసే అవకాశం ఉందని తెలిపారు,అలాగే పీఎం జన్ మన్ ఇల్లులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్షరూపాయలు వెంటనే విడుదల చేయాలని, బకాయి బిల్లులు చెల్లించాలని ఫిబ్రవరి 5న జరిగే మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమంలో ప్రజలు, లబ్ధిదారులు స్వచ్ఛందంగా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు,ఇందులో మండల కమిటీ సభ్యులు వైస్ ఎంపీపీ పి.సత్యనారాయణ,కె.నర్సయ్య,జి.నారాయణ, కె.శంకర్ రావు,జి.జిన్నబందు, కె.డోంబ్రు,సీతారాం,పరశురామ్ పాల్గొన్నారు,

# నేటి నుంచి గంగమ్మ తల్లి క్రికెట్ పోటీలు ప్రారంభం...

**ముంచంగిపుట్టు మనం ప్రతినిధి :** పిబ్రవరి 16,17 తేదిలలో మండలంలోని సుజనకోట పంచాయితీ పాత సుజనకోట గ్రామంలో జరుగు శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి పండుగ సందర్భంగా ఆదివారం నుండి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ముంచంగిపుట్టు హోళీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నామని టోర్ని నిర్వహకులు గంపరాయి సాయి, కొర్ర శ్రీధర్, కూడ శ్యామ్, ఆర్.నాగ భూషణంలు తెలిపారు. టోర్నమెంట్ కు పేర్లను నమోదు చేసుకున్న జట్లు డ్రా లిస్టు ప్రకారం నిర్దేశించిన తేదీలలో సమయానికి హాజరు కావాలని, ముంచంగిపుట్టు మండలానికి చెందిన క్రికెట్ జట్లు మాత్రమే పాల్గొనాలని,ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు నగదు బహుమతి సైతం అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# జననేత వంపూరు గంగులయ్యపై తప్పుడు ఆరోపణలను ఖండించిన జనసేన నాయకులు

## -పార్టీ బలోపేతానికి గంగులయ్య సేవలు వర్ణాతీతం
## -పదవి దాహంతో పార్టీకి నష్టం చేసే ప్రయత్నాలు మానాలి - పవన్ కళ్యాణ్ ఆశయాలే లక్ష్యంగా క్రమశిక్షణతో పని చేయాలి



**గూడెంకొత్తవీధి జనవరి 31 మనం ప్రతినిధి :** పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్యపై కొంతమంది కావాలనే చేస్తున్న తప్పుడు, నిరాధార ఆరోపణలను చింతపల్లి మండలం, గూడెంకొత్తవీధి మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ కోసం నిజాయితీగా పనిచేస్తున్న నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు .ప్రజారాజ్యం కాలం నుంచే మెగా అభిమానిగా కొనసాగుతూ, అనంతరం జనసేన పార్టీ స్థాపన నాటి నుంచి అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో డాక్టర్ వంపూరు గంగులయ్య గారు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, ఎక్కడా వెనకడుగు వేయకుండా పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్న నాయకుడు గంగులయ్య మాత్రమేనని స్పష్టం చేశారు.నేడు జనసేన పార్టీలో అనేకమంది నాయకులు పదవులు అనుభవిస్తున్నారంటే దానికి ప్రధాన కారణం గంగులయ్య నిరంతర కృషేనని పేర్కొన్నారు. అంతేకాకుండా పార్టీ కార్యకర్తలకు అవసరమైన సమయంలో ఆర్థికంగా, నైతికంగా అండగా నిలిచిన వ్యక్తి కూడా ఆయనేనని గుర్తుచేశారు.పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టకుండా, ప్రత్యర్థి పార్టీల ట్రాప్‌లో పడి కేవలం పదవుల ఆశతో, నామినేటెడ్ పదవుల కోసమే ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న తరుణంలో, జనసేన పార్టీ ప్రజల్లో మరింత ఆదరణ పొందుతుండటాన్ని తట్టుకోలేక కొంతమంది కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ జనసేన పార్టీని బలహీనపరిచే ప్రయత్నాలను అన్ని విధాలుగా ఎదుర్కోవాలని నాయకులు పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియమించబడ్డ పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్యపై వ్యక్తిగత విమర్శలు మాని, పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ జనసేన పార్టీ కుటుంబంగా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీకేవీధి మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, చింతపల్లి పంచాయతీ అధ్యక్షులు సుర్ల వీరేంద్ర కుమార్, చింతపల్లి ప్రధాన కార్యదర్శి చిన్ని రాజబాబు, పెదబరడ పంచాయతీ అధ్యక్షులు కూడ రామకృష్ణ, యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, జీకే వీధి పంచాయతీ అధ్యక్షులు గడుతూరి పరమేశ్వరరావు, వంచుల ఉపాధ్యక్షులు గుండ్ల రఘువంశి, తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు నైతిక విలువలు అవసరం



**ఆనందపురం. మనం న్యూస్ ( జనవరి 31) :** జర్నలిజం లో నైతిక విలువలు ఎంతో అవసరమని ఆనందపురం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు డబ్బీరు విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఆర్ఎంపీల సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గానికి సత్కారం ఏర్పాటు చేశారు. ఈ సభలో విజయ్ కుమార్ మాట్లాడుతూ కులమతాలు, రాగద్వేషాలు, బంధుత్వాలకు అతీతంగా జర్నలిజం చేయాలన్నారు. సమాజానికి ఉపయోగపడే వార్తలను అన్వేషించాలన్నారు. సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా వార్తల సేకరణలో ముందుండాలన్నారు. సమాజంలో గల వ్యక్తుల నుండి ఎదుర్కొంటున్న సవాళ్లకు ధీటుగా బదులు ఇవ్వాలన్నారు. మన ప్రాంతంలో 30 ఏళ్లకు పైబడి జర్నలిజం లో పాతుకుపోయి అపార అనుభవం ఉన్న సీనియర్ల సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ రంగంలోకి అడుగుపెట్టిన జూనియర్లు కాస్త అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఆర్ఎంపీల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి మాట్లాడుతూ వైద్య పత్రిక రంగాలు పరస్పర సహకారంతో ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన కార్యవర్గానికి సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు దొంతల చిన శ్రీను, రౌతు నాగరాజు, రెడ్డి లక్ష్మణ, ఎరుకొండ అప్పలరాజు, శివ దళాయి, ఉప్పాడ నవీన్ లతోపాటు ఆర్ఎంపీ సంఘం నుండి కోన ప్రకాష్, సుధాకర్ రెడ్డి, కనకారావు, రఘు, నాగేశ్వరరావు, వినోద్ కుమార్, లోగిస గణేష్, వాసు, పద్మ, సరస్వతి, కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# టి20 క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



**ఇచ్చాపురం మనం న్యూస్ :** ఇచ్చాపురం రాజా వారి గ్రౌండ్ లో జరుగు, వెచ్చ జయంతి మెమోరియల్ టి 20 అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గు న్నారు, అనంతరం రత్తకన్నలో జరుగుతున్న సరస్వతి పూజలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమం కూటమి నాయకులు కార్యకర్తలు, కౌన్సెలర్స్, ఇంచార్జి కౌన్సిలర్స్ మరియు క్రీడాకారులు పాల్గొ న్నారు.



నాన్ స్టేట్ సివిల్ సర్వీస్ కోటాలో సీనియర్ అధికారి అయినా విశాఖపట్నంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో డి ఐ జి గ పనిచేస్తున్న జి బాలకృష్ణకు ఐఏఎస్ హోదా లభించింది

**-మనం న్యూస్ విశాఖపట్నం**

# 'హాస్పిటల్ ఆఫ్ ది ఫ్యూచర్'ని ప్రకటించిన అపోలో హాస్పిటల్స్





**విశాఖపట్నం మనం న్యూస్** :రాబోయే హాస్పిటల్ ఆఫ్ ది ఫ్యూచర్‌ను అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి ప్రకటించారు మరియు అపోలో ఆరోగ్య వ్యవస్థను రూపొందించడానికి బాధ్యత వహిస్తుందని మరియు బాధ్యతా యుతమైన ఏఐమరియు కొలవగల భద్రతా ఫలితాలలో ఎంకరేజ్ చేయబడిందని చెప్పారు. ఈ మేరకు అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ హెల్త్ డైలాగ్ (ఐ హెచ్ డిక్) 2026 శనివారం ముగిసింది. అపోలో యొక్క తదుపరి దశ సాంకేతికతతో కూడిన పరివర్తనను ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రోజులలో 27,000కి మంది వ్యక్తులు వ్యక్తిగతంగా మరియు ఆన్‌లైన్‌లో చేరారన్నారు. గ్లోబల్ వాయిస్‌ల థీమ్‌తో. ఒక విజన్., ఈ కార్యక్రమం భారతదేశం మరియు విదేశాల నుండి వైద్యులు, పేషెంట్ సేఫ్టీ లీడర్లు, అక్రిడిటేషన్ నిపుణులు, సాంకేతిక నిపుణులు మరియు ఆరోగ్య వ్యవస్థ విధాన రూపకర్తలను ఒకచోట చేర్చిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 75కి పైగా సంస్థల నుండి 300కి పైగా పేపర్ సమర్పణలు మరియు 120కి పైగా అవార్డు ఎంట్రీలను అందుకుందన్నారు. ఇందులో హాస్పిటల్ ఆఫ్ ది ఫ్యూచర్ త్వరలో రాబోతోందని మరియు హాస్పిటల్ గోడలకు మించి విస్తరించి ఉన్న భవిష్యత్ ఆరోగ్య వ్యవస్థను నిర్మించే బాధ్యతను చెప్పారు. "హెల్త్‌కేర్ అనేది ఇన్‌స్టిట్యూట్‌ల నుండి సిస్టమ్‌లకు, ఎపిసోడిక్ కేర్ నుండి నిరంతర ఆరోగ్యానికి మరియు మాన్యువల్ ప్రక్రియల నుండి ఏఐ ఎంబెడెడ్ వర్క్‌ఫ్లో లకు మారుతోందన్నారు. సాంకేతికత అనేది ఒక యాడ్ ఆన్ కాదు, ఇది ఆరోగ్య సంరక్షణ యొక్క ఆపరేటింగ్ లేయర్‌గా మారు తోంది, ఇది మానవ సారథ్యం మరియు సానుభూతితో నడిచేటటువంటిది. మన సవాలును సరళీకృతం చేయడం ద్వారా పరిష్కరించబడదు." అని ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో ఆరోగ్యరంగానికి చెందిన పలువురు జాతీయ అంతర్జాతీయ నిపుణులు, ఆయా రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట మెయిన్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

## ఎన్నికల హామీని నిలబెట్టుకున్న హోంమంత్రి అనిత

**పాయకరావుపేట, జనవరి 31 మనం :** పాయకరావుపేట మెయిన్ రోడ్డు విస్తరణ పనులకు వియమ్ఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కలిసి శనివారం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనితకు పట్టణ ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ చేస్తానని మంత్రి అనిత గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. పట్టుదలతో నిధులు మంజూరు చేయించారు. పాయకరావుపేట గౌతమ్ థియేటర్ జంక్షన్ నుండి వై జంక్షన్ వరకు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపి తొలగించారు. సుమారు రూ. 5.25 కోట్ల నిధులతో పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. మంత్రి అనిత చొరవతోనే పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరయ్యాయి. అంతకుముందు పట్టణంలోని శెట్టిబలిజ వీధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వియమ్ఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల ప్రెసిడెంట్ చించలపు ప్రదీప్(పద్దు), టౌన్ ప్రెసిడెంట్ యాళ్ళ వరహాలబాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి



చిట్టిబాబు, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలయంకేరి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గెడ్డం బుజ్జి, పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, టీడీపీ సీనియర్ నాయకులు గూటూరు శ్రీనివాసరావు, గొర్రెల రాజుబాబు, బొందు కాశీవిశ్వనాద్, చింతకాయల రాంబాబు, మజ్జూరి నారాయణరావు, మైలపల్లి అశోకచక్రవర్తి, కట్టా శ్రీను, కుందూరు కుమార్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పేదల ముఖాల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ గిడ్డి ఈశ్వరి

**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతినిధి :** పేదలు ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పాడేరు మండలం చింతలవీధి పంచాయతీ కుమ్మరి పుట్టులో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గిడ్డి ఈశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్స్ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులతోనూ, గ్రామస్తులతోనూ ఆమె మాట్లాడారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తో లబ్ధిదారులు కలుగుతున్న ఆనందాన్ని పంచుకున్నారు. సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరే పెన్షన్ దారులకు ఏ సమస్య రాకుండా ఒకటో తేదీనే పెన్షన్ డబ్బులు అందిస్తుందన్నారు. ఈనెల మాదిరిగానే ఒక్కొక్క నెల ఒకరోజు ముందుగానే అందిస్తుందని చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు పేదల సంతోషంగా ఉండాలని అప్పుడే మిగిలిన వారు కూడా ఆనందంగా ఉండగలరని చెప్పారు అని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ రూ. 4000 కి పెంచినట్లు చెప్పారు. వికలాంగులకు రూ. 6000 వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారు పది నుంచి పదిహేను వేల వరకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర



మహిళా ఉపాధ్యక్షురాలు బొర్రా విజయ రాణి, పాడేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, చైర్మన్ డప్పోడి వెంకటరమణ, పాడేరు మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి రమేష్ నాయుడు, రామ్ నాయుడు, ఎంపీటీసీ ఉషారాణి, నియోజకవర్గం మహిళ ఉపాధ్యక్షురాలు డిప్పల వెంకట కుమారి, వర్తన వరలక్ష్మి, బిపిఎం మార్టిన్, వెలుగు ఏపిఎం చిన్నారావు, డిప్యూటీ ఎండిఓ , ఈవో రమేష్ , సిసి వెలుగు సిసి సూరిబాబు, సచివాలయం సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు.

# నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనాలపై కొరడా ఎక్కడ

గుడిస పర్యాటకంలో ప్రైవేట్ వాహనలాదే హవా
గాఢ నిద్ర వ్యవస్థలో సంబంధిత శాఖ అధికారులు ఉన్నారా?
లేక మాది మాకు వస్తుందిలే అనే తీరుగా వ్యవహరిస్తున్నారా?
ప్రజల ప్రాణాలతో చెలగాటమా ?



**మనం న్యూస్ మారేడుమిల్లి :** పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలంలో గుడిస పర్యాటక ప్రాంతానికి వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు...జిల్లా రవాణా శాఖ నేతృత్వంలో అటవీ శాఖ అధికారి ఎస్.కే. అజాద్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. గోపి నరేంద్ర ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యేసుబాబు ఆధ్వర్యంలో వనవిహారి ప్రాంగణంలో వాహన యాజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గుడిస పర్యాటకానికి వెళ్లే వాహనాలు అన్ని వాహనాలు అన్ని అనుమతులతో అదేవిధంగా, సొంత వాహనాలను రవాణా వాహనాలుగా మార్పు చేసుకోవాలని అధికారులు సూచించారు.. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలు, డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, మితిమీరిన వేగం, పర్యాటకులతో అమర్యాదగా ప్రవర్తన సహించబోమని తెలిపారు..అలాగే నిర్ణయించిన ధరలకే పర్యాటకులను తరలించాలని,అధిక వసూళ్లపై ఫిర్యాదులు వస్తే నాలుగు శాఖల నుంచి చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఇదిలా ఉంటే పర్యాటకం మొదలైనప్పటి నుండి నేటి వరకు మారేడుమిల్లి పర్యటక ప్రాంతమైన గుడిసె పర్యాటకంలో నాన్ ట్రాన్స్పోర్ట్ వాహన దారులదే రాజ్యం నడుస్తుంది.సొంత వాహనాలను వాణిజ్యానికి ఉపయోగించ రాదని నిబంధనలో ఉన్న వాటిని తుంగలో తొక్కి గుడిస, చావడికోట హిల్స్, దుంపవలస వాటర్ ఫాల్స్ పర్యాటకానికి తమ సొంత వాహనాలను ఇష్టాను సారంగా తమను ఆపేది ఎవరు అనే తీరుగా పర్యాటకులను రవాణా చేస్తూ భారీ ఎత్తున వాహన యజమానులు దండీగా సొమ్ములు చేసుకుంటున్నారు. ఇన్సూరెన్స్,ఫిట్నెస్, అనుమతులు లేని వాహనాలతో పర్యాటకులను ప్రమాదకర ఎత్తైన, లోతైన, పర్యాటక ప్రాంతాలను చేరవేస్తున్న అవేమీ పట్టనట్లు సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తూ,తమ కార్యాలయాల్లో కూర్చొని మీన మేసాలు లెక్కబెడుతూ చోద్యం చూస్తున్నారు.. పలుమార్లు పత్రికా కథనాలు వచ్చినప్పటికీ అధికారులు తీరులో మార్పు లేకపోవడంపై ఏజెన్సీలో పనిచేసే సంబంధిత శాఖ అధికారులు ఒంటెద్దు పోకడగా వ్యవహరిస్తున్నారు.. పలువురు వాణిజ్య రవాణా వాహన యజమానులు అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు.. పర్యాటకం లో సొంత వాహనాల్లో పర్యాటకులను రవాణా చేస్తున్న ఒక్క బులోరా వాహనంపై నేటి వరకు ఒక్కటంటే ఒక్క కేసు నమోదు కాకపోవడం చూస్తుంటే సంబంధిత అధికారుల తీరు పై పలు అనుమానాలకు తావిస్తోంది.ఈ సొంత వాహన యజమానులు పలు పలు రంగాల్లో ఉంటూ అధికారులను శాసిస్తున్నారని విమర్శలు బాహటంగానే విని పిస్తున్నాయి. .ఏదైనా భారీ ప్రమాదం జరిగితే హడావిడి చేసే అధికారులకు, నిబంధనలు పాటించని వాహనదారుల పై చర్యలు తీసుకోక పోవడంపై పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు.. రోడ్డు మీద ఏదైనా వాహనం అనుమతులు లేకుండా ప్రయాణం చేస్తే వేలకు వేలు జరిమాణం విధించే సంబంధిత శాఖ అధికారులు గుడిస పర్యాటకం లో వినియోగించే సొంత వాహనాల పై ఒక్కటంటే ఒక్క జరిమాణం నేటికీ విధించకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది.. ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు పర్యాటకం వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఇదంతా ఒక ఎత్తైతే గుడిస పర్యాటకం పేరుతో పది వేల రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు పర్యాటకుల దగ్గర నుండి వసూలు చేస్తున్న సంబంధిత అధికారులు సీమ కుట్టనట్లు వ్యవహరించడంపై అటు పర్యాటకుల్లోనూ ఇటు ప్రజల్లోనూ పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.. సంబంధిత శాఖ అధికారులు తూతూ మంత్రంగా తమ పబ్బం గడుపు కోవడానికి రవాణా శాఖపై కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అనుమతి లేని వాహనాలను సీజ్ చేస్తామని, డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లు వాహనం నడిపితే వారిపై జరిమానాలు విధిస్తామని గొప్పలు చెప్పుకుంటూ, పలు పత్రికల్లో కథనాల వరకు మాత్రమే పరిమితం అవుతున్నారని పలువురు ఆయా శాఖల తీరు పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గుడిస పర్యాటకంలో జరుగుతున్న ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేస్తారో లేక ఏదైనా ప్రమాదం జరిగే వరకు వేసి చూస్తారో వేచి చూడాలి. మిగతా కథనం రేపటి పేజీలో క్లుప్తంగా వివరించడం జరుగుతుంది.





అంబటి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీడీపీ నేత పోతనరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు ఎంవీపీ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు

మనం తెలుగు దినపత్రిక

# పేదల సేవలో సురేష్ కుమార్

## వీసమామిడిలో పింఛన్లు పంపిణీ




**పాడేరు మనం ప్రతినిధి :** ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణిలో భాగంగా శనివారశీ వంతడపల్లి పంచాయతీ వీసమామిడిలో తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పింఛను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ,తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం పించన్లు పంపిణీ చేశామన్నారు. ఒకటవ తారీఖు ఆదివారం కావడంతో శనివారమే పింఛను పంపిణీ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లు తామర మూర్తిబాబు, కొంతెలి వెంకట ప్రసాద్, గ్రామకమిటి కార్యదర్శి మూడవ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మడవ సన్యాసి రావు,పంచాయతీ సెక్రటరీ బోధ నారయనమ్మ, నూకరాజు, జోగులు, రత్నాలమ్మ, పొట్టన్న పాల్గొన్నారు.

# చౌడుపల్లి గ్రామంలో సైబర్ క్రైమ్, ఉమెన్స్ సేఫ్టీపై అవగాహన



**చింతపల్లి మనం ప్రతినిధి జనవరి 31:** చింతపల్లి మండలం చౌడుపల్లి గ్రామంలో శనివారం సైబర్ క్రైమ్ మరియు మహిళల భద్రత అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సిఐ ఎం. వినోద్ బాబు, ఎస్ఐ జి. వీరబాబు లు పాల్గొని గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ వినోద్ బాబు మాట్లాడుతూ, పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద కాల్స్, లింకులు, ఆన్‌లైన్ మోసాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎటువంటి సైబర్ మోసాలకు గురైన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, రక్షణ చర్యలపై వివరించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి పక్కనే ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామస్తులు తమ సమస్యలను అధికారులకు వివరించగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సిఐ, ఎస్ఐలు హామీ ఇచ్చారు. ఈ సమావేశం గ్రామస్తుల్లో అవగాహన పెంపొందించడంలో ఉపయోగపడిందని పలువురు తెలిపారు.

# లఖందిడ్డి గ్రామాన్ని మా గ్రామం కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తా

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. లఖందిడ్డి పంచాయితీలో ఎవరికి ఏ పని కావాలన్నా కర్రి అప్పారావు ని సంప్రదించాలని కర్రి అప్పారావు చెప్పిన ఏ పని అయిన నేను ఇంతవరకు లేదు కాదు అని చెప్పలేదని అన్నారు. కర్రి అప్పారావు నాయకత్వంలో మీరంతా ఒకే త్రాటిపై ఉండి గ్రామాన్ని అబివృద్ధి చేసుకోవాలని అన్నారు. కర్రి అప్పారావు ప్రతి రోజూ పోనులు చేసి మా గ్రామానికి ఇది కావాలి అది కావాలి అని తరచూ అడుగుతుంటాడాని నాయకుడంటే అప్పారావు లా ఉండాలని అన్నారు. తొలుత పలు అంతర్గత రహదారులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించగా, లఖందిద్ది గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించారు. ముందుగా లఖందిడ్డి గ్రామానికి వచ్చిన మంత్రి అచ్చెన్నాయుడుకు కర్రి అప్పారావు అధ్యక్షతన డప్పులు, మేళతాళాలతో సాదర స్వాగతం పలికారు. సమావేశం అనంతరం మంత్రికి కర్రి అప్పారావు సాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బోయిన రమేష్, పిఏసిఎస్. మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాడాన రవనమ్మ, పిఏసీఎస్. అధ్యక్షులు వెలమల విజయలక్ష్మీ కామేశ్వరరావు, మాజీ సర్పంచ్ కర్రి చెల్లయ్య , మాజీ ఎంపీపీ తర్ర రామ క్రిష్ణ , గంగరాం టిడిపి నాయకులు వీరగట్టం శివరావు, కోటబొమ్మాళి టిడిపి పట్టణ అధ్యక్షులు కోరాడ గోవిందరావు, కొత్తమ్మతల్లి ఆలయ చైర్మన్ కోరాడ గోవిందరావు, ప్రముఖ వ్యాపారవేత్త తంగుడు క్రిష్ణ స్వామి, మాజీ సర్పంచ్ పూజారి శైలజ, దేవాది సింహాద్రమ్మ, లీలామొహన్, శిమ్మ నారాయణరావు, పిఏసీఎస్ డైరెక్టర్లు సకలా భక్తుల రాంకుమార్, సాసుమహం

# అరట్లకోట ఎస్సీ కాలనీలో "సివిల్ రైట్స్ డే"



**పాయకరావుపేట, జనవరి 31 మనం :** మండలంలోని అరట్లకోట ఎస్సీ కాలనీలో రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్ అధికారులు శనివారం "సివిల్ రైట్స్ డే" కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గాలకు అందిస్తోన్న సంక్షేమ పథకాలు, రాయితీలను గూర్చి వివరించారు. భారత రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాల ప్రజల రక్షణ కోసం అనేక చట్టాలను పొందుపరిచారని, వీరి హక్కులకు ఎవరైనా భంగం కలిగించినట్లయితే వెంటనే మండల తహసీల్దారుకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, పాయకరావుపేట హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె నాగార్జున్, పంచాయతీ కార్యదర్శి ధూళి రమేష్, విఆర్ఓ వి రవి రాజకుమార్, విఆర్ఏలు నందిక నూకరాజు, శ్రీలంక భవానీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుందూరు కుమార్, తుమ్మల బాబ్జీ, మొయ్యేటి చిన వీరబాబు, శ్రీలంక నారాయుడు, మొయ్యేటి వీరన్న, ఆకుమర్తి పోమయ్య, కుందూరు తాతారావు, మహిళలు పాల్గొన్నారు.

# కొండకర్ల ఆవలో ఉత్సవాలు అదుర్స్

**ఆవ అందాలను చూసి ఫిదా అయిన సందర్శకులు**

**రెండో రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు**

**కుటుంబాలతో సహా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజలు**






**అచ్యుతాపురం-మనం ప్రతినిధి జనవరి 31:** కొండకర్ల ఆవలో రెండు రోజులు పాటు నిర్వహించిన ఉత్సవాలు దిగ్విజయంగా ముగిసాయి. ఉత్సవాలకు వచ్చే సందర్శకులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారి యంత్రాంగం పక్కా ప్రణాళికలు చేపట్టింది. తొలి రోజు ఉత్సవాలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొల్లు రవీంద్ర, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తూహిన్ సిన్హా ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా ఆవను ప్రత్యేకంగా రూపుదిద్ది వచ్చిన సందర్శకులకు కనువిందులు కలిగేలా ఏర్పాట్లు చేశారు. ఆవ వద్ద పలు సంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి టీవీ ఆర్టిస్టులను తీసుకొచ్చి సందడి చేయించారు. అదేవిధంగా పలు రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేసి పర్యటకులను ఆకట్టుకున్నారు. వచ్చే పర్యాటకులు ఆవులు ఏర్పాటుచేసిన ఫైబర్ బోట్లపై విహరించి సెల్ఫీలు తీసుకుని ఆనందపడ్డారు. అలాగే ఆవ అందాలను తిలకిస్తూ మైమర్చిపోయారు. స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎప్పటికప్పుడు ఉత్సవాలను పరిశీలిస్తూ అధికారులను అలర్ట్ చేశారు. రాబోయే రోజుల్లో ఆవను మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలియజేశారు. తొలిసారి ఉత్సవాలను విజయవంతం చేసిన ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలకు అలాగే అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే ఉత్సవాలు ఈసారి కన్నా మరింత ఘనంగా జరిపిస్తామని ఆయన తెలిపారు. అందరూ చూపు ఎలమంచిలి వైపు చూసేలా మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# సంతబొమ్మాళిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్న విస్తృత పర్యటన



**శ్రీకాకుళం జనవరి 31 మనం న్యూస్ :** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు అసభ్య వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయి. అంబటి రాంబాబు చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని, సభ్యసమాజం సిగ్గు పడుతుంది తిరుమల పవిత్రతను దెబ్బ తీసేలా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని... కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేసిన మంత్రి వైసీపీ నేతలు దిగజారిన రాజకీయానికి పరాకాష్టకు చేరుకున్నారు ద్రబాబు నాయుడుపై అంబటి రాంబాబు మాట్లాడిన తీరు అత్యంత నీచం చంద్రబాబు నాయుడు అంటే రాష్ట్ర ప్రజల గౌరవానికి ప్రతీక 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదు నిబద్ధత కలిగిన నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడుకల్తీ నెయ్యి స్కాంలో వైసీపీ పాత్రపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం 250 కోట్లకు పైగా స్కామ్‌ల నుంచితప్పించుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్ ప్రజా సంక్షేమం ఎంత ముఖ్యమో ప్రజల రక్షణ కూడా అంతే ముఖ్యం -- అచ్చెన్నాయుడు

# ప్రజలకు మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్న నాయకుడు జగన్ మోహన్

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో**
.వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ప్రచార విభాగం కార్యనిర్వాహక అధ్యక్షులు జివి రవి రాజు నిర్వహణలో ఉత్తరాంధ్ర ప్రచార విభాగం సమావేశం జరిగింది.ముందుగా డా" బి.ఆర్ అంబెడ్కర్ గారు మరియు స్వర్గీయ డా" వై.యస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలుకు పూలమాల వేసి నివాళులర్పించారు.ప్రతి క్షణం ప్రజల క్షేమమే లక్ష్యంగా ఆలోచించి, చెప్పిన మాటను నిలబెట్టుకున్న నాయకుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటినా, ఎన్నికల్లో హామీలు ఇచ్చి వాటిని అక్షరాలా అమలు చేసిన నాయకులు చాలా అరుదు. కానీ జగన్ చెప్పింది చెప్పినట్లే చేసి చూపించిన నాయకుడు. పేదరికం, వెనుకబడుతనం, కుల మత విభేదాల వెనుక ప్రధాన కారణం సరిగా విద్య లేకపోవడమే అని గుర్తించిన నాయకుడు జగన్ గారు. అందుకే స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. డాక్టర్ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత విస్తరించి, ఈరోజు రూ.25 లక్షల వరకు చికిత్స, 3000కుపైగా వైద్య ప్రక్రియలు ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా అందిస్తున్నారు. ఇది దేశంలో ఎక్కడా లేని విధంగా పేదవాడికి గౌరవంగా వైద్యం అందించే వ్యవస్థ. జగన్ గారు మాటిచ్చిన దానికంటే ముందే పథకాలు అమలు చేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చారు.




గత ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వంపై పూర్తి దృష్టి పెట్టిన కారణంగా పార్టీ నిర్మాణంపై తగినంత దృష్టి పడలేదు.అందుకే ఈరోజు మన ముందున్న పరిస్థితులు. చెట్టు నిలవాలంటే వేర్లు బలంగా ఉండాలి. అలాగే పార్టీ నిలవాలంటే క్షేత్రస్థాయి కమిటీలు బలంగా ఉండాలి. ఇటీవల జగన్ మోహన్ రెడ్డి అనుభవం ఉన్న నాయకులను బాధ్యతల్లోకి తీసుకొచ్చారుఇప్పుడు జిల్లా, మండల, నియోజకవర్గ కమిటీలు లో బంధుప్రీతి లేకుండా, నిజంగా పార్టీ కోసం పని చేసే వారిని గుర్తించి, పాత కార్యకర్తలను పక్కన పెట్టకుండా 2014, 2019 కమిటీల డేటా ఆధారంగా పునర్నిర్మాణం చేయాలి. మన కష్టం వృధా కాకూడదు. ఇప్పుడే పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తేనే రేపు మళ్లీ ప్రజల ప్రభుత్వాన్ని తీసుకురాగలం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పచార విభాగం అధ్యక్షులు కాకుమాను రాజశేఖర్, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు , మాజీ మేయర్ గోలగాని హరివెంకటకుమారి, ఎస్.ఇ.సి సభ్యులు సతీష్ వర్మ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చెన్నదాస్, తాడి జగన్నాధ్ రెడ్డి , పల్లా దుర్గారావు రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ , రాష్ట్ర పార్టీ అనుబందం విభాగలు అధ్యక్షులు జాన్ వెస్లీ , పెర్ల విజయ్ చంద్ర, రాష్ట్ర పార్టీ అనుబందం కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్న జానకి రామ్ , జోనల్ జిల్లా పార్టీ అనుబందం విభాగలు అధ్యక్షులు పివి సురేష్, , బోని శివ రామకృష్ణ, వంకాయల మారుతీ ప్రసాద్, దేవరకొండ మార్కెండేయులు, మాజీ చైర్మన్లు అలంపల్లి రాజ బాబు కార్పొరేటర్లు బిపిన్ కుమార్ జైన్, కో ఆప్షన సభ్యులుఎండి షరాఫీ, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీకాకుళం కాయ భీమసేన , విజయనగరం వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు పార్వతీపురం మన్యం గిరి రఘు అల్లూరి సీతారామ రాజు ధోని బాపూజీ అనకాపల్లి పిల్లా శ్రీను రాష్ట్ర ప్రచార విభాగం కమిటీ ఉపాధ్యక్షులు రావూరి వెంకటేశ్వరరావు కాకూ ఉమావల్లి యాదవ్ ప్రధాన కార్యదర్శి బెతపూడి రాజేంద్ర కుమార్ కార్యదర్శులు బంకుపల్లి లోకనాధం శర్మ పొడిపిరెడ్డి అరుణ వనా అహరోన్ పాల్ వామిశెట్టి పవాని కుమారి వట్టికూటి కృష్ణ వేణి , మహంతి కృష్ణ మోహన్ , సురేష్ , నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్వేషాలు సృష్టించే ఫ్లెక్సీలను ప్రింట్ చేస్తే చర్యలు

### విజయనగరం వన్ టౌన్ సిఐ ఆర్ వి ఆర్ కే చౌదరి




**విజయనగరం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో** : ప్రజలు మధ్య విద్వేషాలు సృష్టించే వివాదాస్పద ఫ్లెక్సీలను ప్రింట్ చేయవద్దని విజయనగరం వన్ టౌన్ పరిధిలో ఉన్న ఫ్లెక్సీ ప్రింటర్స్ యాజమాన్యాలకు వన్ టౌన్ సిఐ జనవరి 31న విజ్ఞప్తి చేశారుఇటివల కాలంలో విజయ నగరం పట్టణంలో ప్రజల మధ్య, రాజకీయ పార్టీల మధ్య విద్వే షాలు సృష్టించే విధంగా రక రకాల ఫ్లెక్సీలు దర్శనం ఇస్తున్నా యన్నారు .విద్వే షాలు సృష్టించే సందేశాలతో ఫ్లెక్సీలు ప్రింట్ చేయవద్దని కోరారు.ఈ తరహా ఫ్లెక్సీలు ప్రింటింగ్కు వచ్చే వారికి విషయాన్ని వివరించి, ప్రింటి ంగ్కు నిరాకరిం చాల న్నారు. అంతేకాకుండా, ఇలాంటి ఫ్లెక్సీల ప్రింటింగ్కు వచ్చే వ్యక్తుల సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందిం చాలన్నారు. నిబంధ నలకు విరుద్ధంగా ఎవరైనా ఫ్లెక్సీలు ప్రింటింగ్ చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వన్ టౌన్ సిఐ చౌదరి హెచ్చ రించారు.

# కానిస్టేబుల్ కుటుంబాలకి చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ



**పార్వతీపురం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో** : సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యలతో మరణించిన పార్వతీ పురం మన్యం జిల్లా, సాలూరు పట్టణ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ డి.ఆనంద రావు, హెచ్ సి- 1432 కుటుంబానికి శాఖా పరంగా మంజూరు చేసిన విడో ఫండ్ 50,000/- రూపా యలు చెక్కును, ఫ్లాగ్ ఫండ్ 25,000/- రూపాయలు చెక్కును మొత్తంగా కలిపి చెక్కు రూపంలో 75,000/- రూపాయలను అతని సతీమణి అయిన డి. అనిత కి, ఇటీవల కాలంలో రోడ్డు ప్రమా దంలో మరణించిన పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘట్టం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ పి.రవి, పి సి- 602 కుటుంబానికి శాఖా పరంగా మంజూరు చేసిన విడో ఫండ్ 50,000/- రూపాయలు చెక్కును మరియు ఫ్లాగ్ ఫండ్ 25,000/- రూపాయలు చెక్కును మొత్తంగా కలిపి చెక్కు రూపంలో 75,000/- రూపాయలను అతని సతీమణి లలిత కి, జనవరి 31న జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, చేతులమీదుగా అందజేశారు.

10లో

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడలు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అనకాపల్లి మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో** : సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్త దారుల్లో ప్రజలను నిలువునా దోచుకుంటున్నారని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ట్రాఫిక్ చలాన్ల' పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. నకిలీ ట్రాఫిక్ చలాన్ల మోసం మీ వాహనానికి పెండింగ్ చలాన్ ఉందని, వెంటనే ఈ లింక్ క్లిక్ చేసి చెల్లించకపోతే మీ డ్రైవింగ్ లైసెన్స్ రద్దవుతుందని నేరగాళ్లు మెసేజ్‌లు పంపిస్తున్నారు.
నిజం: అధికారిక చలాన్ మెసేజ్‌లు ఎప్పుడూ. జిఓవి.ఐఎన్ వెబ్‌సైట్‌లను చూడాలన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వాట్సాప్ నెంబర్: 95523 00009 లేదా ఫోన్ పే, పేటీఎం తదితర. వాటి ద్వారా ట్రాఫిక్ చలాన్‌లను చెల్లించవచ్చన్నారు.గుర్తు తెలియని లింక్‌లను క్లిక్ చేసి డబ్బులు చెల్లించకండి. అధికారిక 'ఏపీ ఈ-చలాన్' వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా మాత్రమే తనిఖీ చేసుకోండి. కొత్తగా వస్తున్న ఇతర సైబర్ ముప్పులు పాత పద్ధతులే కాకుండా, ప్రస్తుతం నేరగాళ్లు వాడుతున్న సరికొత్త మార్గాలు ఇవే: డిజిటల్ అరెస్ట్ మీరు డ్రగ్స్ లేదా మనీ లాండరింగ్ కేసులో ఇరుక్కున్నారని, సిబిఐ లేదా పోలీస్ అధికారులమని చెబుతూ వీడియో కాల్ చేస్తారు. గంటల తరబడి మిమ్మల్ని వీడియో కాల్‌లో ఉంచి భయపెట్టి లక్షలాది రూపాయలు వసూలు చేస్తారు. గుర్తుంచుకోండి, ఏ ప్రభుత్వ సంస్థ వీడియో కాల్‌లో అరెస్టులు చేయదు. స్క్రీన్ షేరింగ్ యాప్స్ కస్టమర్ కేర్ పేరుతో ఫోన్ చేసి యాప్స్ ఇన్‌స్టాల్ చేయమని అడుగుతారు. దీనివల్ల మీ ఫోన్ వారి ఆధీనంలోకి వెళ్లిపోతుంది్ద. పెడ్ రివ్యూ స్కామ్స్ యూట్యూబ్ వీడియోలను లైక్ చేస్తే లేదా గూగుల్ మ్యాప్స్‌లో రేటింగ్ ఇస్తే డబ్బులు ఇస్తామని ఆశ చూపి, మెల్లగా మిమ్మల్ని ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో పెద్ద మొత్తంలో మోసం చేస్తారు.
లింక్‌లపై క్లిక్ చేయకండి: ఫోన్‌కి వచ్చే అనుమానాస్పద లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు.బ్యాంకు అధికారులు లేదా ప్రభుత్వ అధికారులు ఎవరూ మీ ఓటిపిని అడగరని గుర్తించండి.వ్యక్తిగత సమాచారం: మీ ఆధార్, పాన్ కార్డ్ ఫోటోలను గుర్తుతెలియని వ్యక్తులకు పంపకండి.మీరు సైబర్ మోసానికి గురైనట్ల యితే, మొదటి రెండు గంటలు చాలా కీలకం. వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి లేదా www.cybercrime. gov. inలో ఫిర్యాదు నమోదు చేయం డన్నారు.

# రేపటి అవసరాన్ని ముందే గుర్తించిన ప్రభుత్వం

## చిడుమూరులో ముందస్తు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ




**చింతూరు, జనవరి 31 (మనం న్యూస్):** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భాస్కర్ సూచనలతో ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఒక రోజు ముందుగానే చింతూరు మండలం చిడుమూరు గ్రామ పంచాయతీలో పంపిణీ చేశారు.ఆదివారం ప్రభుత్వ రంగ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గమనార్హం. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ. జహంగీర్, సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేశారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారుల పరిస్థితులను అడిగి తెలుసుకుంటూ, వారి అవసరాలపై అవగాహన పొందడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలిచింది. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో నేరుగా మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో ఈ పంపిణీ కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా మాజీ మండలాధ్యక్షుడు ఎండీ. జహంగీర్ మాట్లాడుతూ,"ముఖ్యమంత్రి ఆశయాలను నెరవేర్చే దిశగా పార్టీ భాగస్వామిగా బాధ్యతతో పని చేస్తున్నాం. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల బాధలను తెలుసుకుని, వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ప్రభుత్వం తరఫున ఈ పెన్షన్‌ను లబ్ధిదారులకు అందజేసే అవకాశం రావడం నాకు గర్వకారణం" అని తెలిపారు.పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం

# పదవీ విరమణ చేసిన వారికి శుభాకాంక్షలు తెలిపిన విశాఖ సి పి

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో జనవరి 31 :** విశాఖ నగర పోలీసు శాఖలో విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ చేసిన 04 గురు ( 01 ఏ.డి.సి.పి, 01 ఆర్.ఎస్.ఐ , 01 ఏ.ఎస్.ఐ , 01 హెచ్.సి)లను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి,కమిషనర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నకు ఆహ్వానించి , వారి కుటంబసభ్యులు పోలీసు అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్. విష్ణు, ఏ.డి.సి.పి(క్రైమ్స్),కే. శ్రీనివాస రాజు, ఆర్.ఎస్.ఐ , జి. రాజా రావు, ఏ.ఎస్.ఐ,ఏ. రమణా రావు హెచ్.సి.లకు సత్కరించారు.ఈ సందర్భంగా సి.పి పదవీ విరమణ పొందిన 04 గురు కుటుంబ సభ్యులతో మాట్లాడి , పోలీస్ శాఖలో 40 ఏళ్ళకు పైగా సుధీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు, సిబ్బందికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ , వారి కుటుంబ సభ్యులు , పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు.



# చంద్రబాబు, పవన్ కళ్యాణ్ శిక్ష అనుభవించక తప్పదు !!

## మాజీ శాసనసభ్యులు మళ్ల విజయప్రసాద్

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో**
ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు కలిగివున్న తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి లడ్డు లో జంతు కొవ్వు కలిపారని తప్పుడు ప్రచారం చేసిన చంద్రబాబు నాయుడు శిక్ష అనుభవించక తప్పదని తెలిపారు.పార్టీ ఆదేశాల మేరకు శనివారం 59 వ వార్డు మాజీ సైనికుల కాలని వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఆలయం వద్దకు వచ్చిన భక్తులకు తిరుపతి ప్రసాదం లడ్డు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పార్టీ పరిశీలికలు చింతలపూడి వెంకట రామయ్య కార్పొరేటర్లు బల్ల లక్ష్మణ్ రావు,పి.వి సురేష్, గుండపు నాగేశ్వరరావు, వార్డ్ అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ ఎలగడ రాజు, బిశెట్టి గణేష్, జియాని మారుతి, పార్టీ పరిశీలకులు బోగవల్లి నాగభూషణం,పూండి మల్లేశ్వరరావు,గొందేశి సత్యనారాయణ రెడ్డి, యల్లపు వెంకటేశ్వర రావు,బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి,ఆళ్ల పైడిరాజు,




ఎదురు సత్యనారాయణ రాజు,నరేష్, మళ్ళ ధనలత, కాకీ సరోజ, పులపర్తి సూర్యారావు, వెదుళ్ళ శ్రీను, పిలక రమణారెడ్డి, చత్రపాల్, ఖాన్, నక్క సూర్యనారాయణ, చరకాపు బుజ్జి, గుడాల బాబురావు, అదిపాక అప్పారావు,అర్జున్, ఉద్ద భాస్కర్, చుక్క వరలక్ష్మీ పాల్గొన్నారు.

# సమష్టి సహకారంతో విశాఖ ఉత్సవ్ ఘన విజయం

- ♦అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు
- ♦ లోపాలు ఉంటే సరిదిద్దుకుంటాం... భవిష్యత్తులో మరింత ఘనంగా నిర్వహిస్తాం
- ♦ఉత్సవ్ ముగింపు వేడుకలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- ♦ వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం, అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేత
- ♦ అలరించిన ఆర్పీ పట్నాయక్, మాళవిక కన్సర్ట్

విశాఖపట్నం, జనవరి 31**మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో** : అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సమష్టి సహకారంతో విశాఖ ఉత్సవ్-2026ను అత్యంత విజయవంతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల సహకారం మరువలేనీ దన్నారు. ఎనిమిది రోజుల పాటు నిర్వహించిన విశాఖ ఉత్సవ్ ముగింపు వేడుకలు శనివారం సాయంత్రం బీచ్ రోడ్లోని ప్రధాన వేదిక వద్ద ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ పాల్గొని మాట్లాడారు.ఒకే సమయంలో నగరంలోని పలు వేదికల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించామని, ఎనిమిది రోజుల పాటు సాగిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజలను అలరించా యన్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు విభిన్న వర్గాల కోసం పోటీలు ఏర్పాటు చేసి, విజేతలకు బహుమతులు అందజేశామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఆదేశాల మేరకు ఆహ్లాదకర వాతావరణంలో వేడుకలను నిర్వహించామని పేర్కొన్నారు.ఎక్కడైనా చిన్నచిన్న లోపాలు జరిగి ఉంటే వాటిని గమనించి సరిదిద్దు కుంటామని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఏర్పాట్లతో విశాఖ ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆర్.కె. బీచ్ తో పాటు, భీమిలి బీచ్ లో ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. రంగోలి, వంటల పోటీలు, వాలీబాల్, కబడ్డీ వంటి బీచ్ స్పోర్ట్స్, కిడ్స్ ఒలింపియాడ్, పడవ పోటీలు నిర్వహించామని ప్రజలు ఉత్సాహంగా భాగస్వామ్యం అయ్యారని గుర్తు చేశారు.అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వేడుకల నిర్వహణలో సహకరించిన, కీలకంగా వ్యవహరించిన అధికారులకు, నిర్వాహకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఆయనతో పాటు రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి. విజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.
**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు:** ముగింపు వేడుకలో భాగంగా శనివారం సాయంత్రం నుంచి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆసక్తిగా సాగాయి. స్థానిక కళాకారులు, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆర్పీ పట్నాయక్, మాళవిక ఆద్వర్యంలో సాగిన కన్సర్ట్ విశేషంగా ఆకట్టుకుంది. ఆఖరి రోజు వేడుకలను వీక్షించేందుకు ప్రజలు పెద్దఎత్తున విచ్చేశారు.

# ప్రజలు సంతృప్తి చెందే విధంగా అధికార యంత్రాంగం పనిచేయాలి

## ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలి
## లంచం డిమాండ్ చేస్తే వెంటనే డిస్మిస్ చేయాలి
## జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం మనం జనవరి 31:** జిల్లా ప్రజలు సంతృప్తి చెందే విధంగా అధికార యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. శనివారం ఉదయం కలెక్టర్ జిల్లా,జోనల్, మండల, అధికారులతో పాజిటివ్ పబ్లిక్, పర్సెప్షన్ ,కుటుంబ సర్వే, ఎలక్టర్స్ మాపింగ్ తదితర అంశములపై వెబ్ ఎక్స్ నిర్వహించారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలపై ఐవిఆర్ఎఫ్, క్యూఆర్ కోడ్ పద్ధతిలో అభిప్రాయాలను సేకరిస్తున్నందున అధికారులు సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం 40 శాఖలకు సంబంధించిన ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటుందన్నారు. ప్రభుత్వ వైద్యులు, పీహెచ్సీ డాక్టర్లు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్యశాలలో అందుబాటులో ఉండాలని, మందులు ఉచితంగా రోగులకు అందించాలని కోరారు. లంచం అడిగినా, రోగులే స్వచ్ఛందంగా అందజేసిన తీసుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ బస్సులు సమయానికి నడిచేలా, ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. టాయిలెట్లు పరిశుభ్రంగా ఉండేలా ఆ మేరకు క్రింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. జీవీఎంసీ పరిధిలో గ్రామపంచాయతీలలో త్రాగునీరు, పారిశుధ్యం,అన్న క్యాంటీన్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అక్రమంగా మత్తుమందులు అమ్మేవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సరఫరా చేసేవారికి శిక్ష తప్పదనే హెచ్చరిక జారీ



చేయాలన్నారు.రెవెన్యూలో డిజిటల్ అసిస్టెంట్లు దరఖాస్తులు తీసుకునేటప్పుడు వీఆర్వో సంతకం ఉంటేనే తీసుకుంటామని ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని, సర్వే నెంబర్ తో దరఖాస్తు ఇస్తే రిజిస్టర్ చేయాలన్నారు. అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా వారికి తెలియచేయాలన్నారు. పై స్థాయి నుండి క్రింది స్థాయి వరకు అందరూ పనిచేసి ప్రజలకు సంతృప్తినిచ్చేలా సేవలందించాలన్నారు. వాట్సప్ సర్వీసు మీద ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. కుటుంబ సర్వే పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం సేకరించే ప్రజాభిప్రాయం లో క్రింది స్థాయి సిబ్బంది సక్రమంగా సేవలందించడం లేదని తేలితే చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# కానిస్టేబుల్ కుటుంబాలకి చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ

(10వపేజీ తరువాయి)

ఎస్పీ మాట్లాడుతూ అధైర్య పడవద్దని మీ వెనుక పోలీస్ శాఖ ఉందని, ఏ సమస్య ఉన్నా నేరుగా వచ్చి ధైర్యంగా తెలియ జేయ వచ్చని, శాఖాపరంగా ఇంకా రావలసి ఉన్న ప్రయోజనాలను త్వరి తగతిన అందేలా చూస్తా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ లు నాయుడు,రాంబాబు పాల్గొన్నారు .

# ఫిబ్రవరి 15లోగా రహదారి పనులు పూర్తి చేయాలి

## ఐ.ఎఫ్.ఆర్. నేపథ్యంలో జ్ఞానాపురం-నేవీ హెడ్క్వార్టర్స్ రోడ్డును పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, మనం జనవరి 31:** ఐ.ఎఫ్.ఆర్.2026, మిలాన్ అంతర్జాతీయ నౌకాదళ కార్యక్రమాల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జ్ఞానాపురం నుంచి నేవీ హెడ్క్వార్టర్స్ వరకు కొనసాగుతున్న రహదారి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (వ్రూూ) అధికారులు, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ (గాణ--చీఎ)లకు ఫిబ్రవరి 15 లోగా పెండింగ్లో ఉన్న అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతిష్టాత్మకమైన ఈ అంతర్జాతీయ కార్యక్రమాలకు దేశ విదేశాల నుంచి ఉన్నతాధికారులు, అతిథులు హాజరుకానున్న నేపథ్యంలో నగర ప్రతిష్ఠకు భంగం కలగకుండా రహదారి పనుల్లో నాణ్యత, వేగం కీలకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పనుల్లో జాప్యం, నిర్లక్ష్యం ఏ మాత్రం సహించబోమని అధికారులను హెచ్చరించారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.

# సింహాచల క్షేత్రంలో రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర కు ఘనస్వాగతం

## భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం



**సింహాచలం, అక్టోబరు 31, 2026:** అనంత వైభవోపేతమైన, కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ మరియు మైనింగ్ శాఖామాత్యులు, అనకాపల్లి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రివర్యులకు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరావు, ప్రోటోకాల్ పర్యవేక్షణాధికారి సునీల్, పి.ఆర్.ఓ నాయుడు ,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస చార్యులు మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా మంత్రిగారు భక్తిశ్రద్ధలతో ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం నాదస్వర వేదమంత్రాల సాక్షిగా బేడా మండపం గుండా ప్రదక్షిణలు కావించి, స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకున్నారు. స్వామివారి సన్నిధిలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.దర్శనానంతరం ముఖ మండపంలో వేద పండితులు మంత్రివర్యులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరావు మరియు పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు గారు మంత్రివర్యులకు స్వామివారి దివ్య చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని మరియు లడ్డూ ప్రసాదాన్ని అందజేసి గౌరవించారు.